# ముస్లింలకే కాదు ప్రజాస్వామ్యానికే నష్టం




**అవినీతి, అసమర్థత, ఆశ్రిత పక్షపాతం విషయంలో అన్ని రాజలకీయపార్టీలు ఇంచుమించు ఒకటిగా ఉన్నా మతోన్మాదాన్ని రెచ్చగొట్టి మైనారిటీ మతస్తులను అభద్రతలో ఉంచడంలో, వారి ప్రాణాలను హరించడంలో బి.జె.పి రికార్డును బద్దలు కొట్టగల వాళ్ళెవరూ లేరు. పదేళ్ళయినా గుజరాత్‌లో రెండువేల మంది ముస్లింలను ఊచకోత కోసిన హంతకుల్ని శిక్షించకుండా అడ్డుపడుతున్న రికార్డు కూడా ఆ పార్టీకే ఉంది. అటువంటి పార్టీ ఇవ్వాళ ఈ దేశాన్ని పరిపాలించడానికి ఉబలాటపడడమే కాక ఆ నేరానికి పూర్తి బాధ్యత వహించవలసిన వ్యక్తిని ఈ దేశ ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించింది.**

ఈ చర్య ద్వారా అది ఈ దేశ ప్రజలకు ఏం చెప్పదలచుకుందో ఒకసారి ఆలోచించండి.

ఎంతమంది ముస్లింలనైనా చంపవచ్చు అనా? చంపినవాళ్లెవరికీ శిక్షలుండవనా? ఊచకోతకు నాయకత్వం వహించే వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి నుంచి దేశ ప్రధానమంత్రి పదవికి ప్రమోషన్ లభిస్తుందనా?

పాత విషయాలను పదే పదే జ్ఞాపకం చేసుకోవడం దేనికి, మర్చిపోదామనే వారున్నారు. ఏ ప్రభుత్వం, ఏ పార్టీ మతోన్మాదానికి పాల్పడలేదు, నరేంద్ర మోడిని మాత్రమే వద్దనడం దేనికని సరిపెట్టుకునే వారు సరిపెట్టుకుంటున్నారు. ఆ మాటకు వస్తే కొద్దిపాటి హెచ్చుతగ్గులతో అధికారంలోకి వచ్చిన ప్రతి రాజకీయ పార్టీ ఏదో ఒక స్థాయిలో, ఏదో ఒక సమయంలో మతకల్లోలాలకు పాల్పడలేదా అనే వాళ్ళున్నారు. నిజమే. ముజఫర్‌నగర్‌లో మతకల్లోలాలకు పాల్పడిన ఎమ్.ఎల్.ఏ.లు జైలు నుండి విడుదలైనప్పుడు బిజెపినే కాదు, సమాజ్‌వాదీ పార్టీ కూడా వారికి హారతులు పట్టింది. సంఘపరివార్ ఆలోచనలున్నవారు ప్రతి పార్టీలోను ఉన్నారు. అయితే యావత్ రాష్ట్ర అధికార యంత్రాంగాన్ని ఒక మతోన్మాద శక్తిగా నడిపించి వేలాది ముస్లింల ఊచకోతకు పాల్పడ్డ అత్యంత ప్రమాదకర వ్యక్తి నరేంద్ర మోడి. ముంబాయి మతకల్లోలాలను సృష్టించిన బాలథాకరే కూడా నరేంద్ర మోడి ముందు తేలిపోతాడు. ఇది మర్చిపోతగ్గ విషయమా?

ఈ దేశం హిందువులది మాత్రమే కాదు. భిన్న మతాల, జాతుల, సంస్కృతుల నిలయం. ఈ భిన్నత్వం వల్లనే భారతీయ సామాజిక జీవితానికి, సంస్కృతికి నిండుదనం వచ్చింది. ముస్లింల సంస్కృతి, కళలు, ఉర్దూభాష,

# పుస్తక పరిచయ సభ

**29-12-2013 ఉదయం 10 గం॥లకు**
అబ్దుల్ కలామ్ ఆజాద్ ముస్లిం కమ్యూనిటీ హాల్,
దుడ్డువారి అగ్రహారం, టెలిఫోన్ ఎక్సేంజ్ దగ్గర, **అమలాపురం.**

సభాధ్యక్షులు : **నామాడి శ్రీధర్**, జిల్లా అధ్యక్షులు, మానవహక్కుల వేదిక

ప్రధానవక్త : **వి.ఎస్.కృష్ణ,** రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మానవహక్కుల వేదిక

పుస్తక పరిచయం : **ఖాదర్ మొహియుద్దీన్,** ప్రఖ్యాత కవి

వక్తలు : **మహమ్మద్ ఆజామ్,** న్యాయవాది

**సయ్యద్ సాలార్,** న్యాయవాది

సాహిత్యం, షాయరీలు, గజల్స్, మొగలాయి శిల్పకళ, వంటకాలు, పరిపాలనా పద్ధతులు మొదలైనవన్నీ ఇవాళ మన సామాజిక జీవితంలో ప్రధానమైన భాగమైపోయాయి. భాతృత్వ భావానికి ఇస్లాం ప్రాధాన్యం ఇవ్వడం వల్ల కులం, వర్గం, భాష, ప్రాంతం వంటి రేఖలను చెరిపేసే గుణం వారి జీవనశైలిలో కనిపిస్తుంది. ఇవన్నీ మరుగునపడిపోయి ఇవాళ ముస్లింలంటే ఆయుధాలు పట్టుకుతిరిగే జిహాదీలుగా, ఉగ్రవాదులుగా మాత్రమే కనిపిస్తున్నారు చాలామందికి.

ఈ పరిస్థితిని మార్చాలంటే ఏం చేయాలి? సంఘ్ పరివార్ ఆలోచనల గుప్పిట్లోకి వెళ్లకుండా మన మెదళ్లను మనం కాపాడుకోవాలి. బాలగోపాల్ గారి మాటల్లో చెప్పాలంటే 'సంకుచిత వైఖరులు క్షణికంగా ఇతరులకు నష్టం చేసినట్టు కనిపిస్తాయి గానీ నిజానికి మనకే ఎక్కువ నష్టం చేస్తాయి.'

అలాగే 'హిందూ మతోన్మాద ఫాసిజం ఇన్నాళ్లూ కేవలం ఒక సిద్ధాంత భావన కావచ్చు. ఈ రోజు అదొక సామాజిక వాస్తవం. దక్షిణ భారతదేశంలో అది ఇప్పటికి బలహీనంగా ఉంది కాబట్టి, అది బలంగా ఉన్న ప్రాంతాలలో దాని అభీష్టానికి అడ్డం ఉన్నవారు ఎటువంటి భయాందోళనలకు గురవుతున్నారో మనకు అర్థం కావడం కష్టం కావచ్చు. కానీ అర్థం చేసుకోవడం అవసరం. ఈనాడు దేశంలో ఉన్న ముఖ్యమైన మానవహక్కుల సమస్యలలో ఇదొకటి. ఇది కేవలం మైనారిటీ మతస్తులకు మాత్రమే ప్రమాదకారి కాదు. అన్నిరకాల ప్రజాతంత్ర విలువలకూ, ప్రజాస్వామ్యానికీ ప్రమాదకారి' అని ఆయన చేసిన హెచ్చరిక కూడా మనం ఎల్లవేళలా గుర్తుపెట్టుకోదగ్గది. ముస్లింల గురించి ఆయన రాసిన వ్యాసాల సంకలనం 'ముస్లిం ఐడెంటిటీ – హిందుత్వ రాజకీయాలు' పుస్తక పరిచయ సభలో ఈ అంశాలన్నిటి గురించీ మాట్లాడుకుందాం.

అందరికీ ఆహ్వానం.

22-12-2013

మానవహక్కుల వేదిక
Human Rights Forum (HRF)

---

*ప్రచురణ : యేడిద రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి, మానవహక్కుల వేదిక, ఫోన్ : 9966631796*